RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 235
సోమవారం, ఆగస్టు 10, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో
# ప్రజలందరూ పాల్గొనాలి

### ప్రధాని నరేంద్ర మోదీ



**ఢిల్లీ, ఆగస్టు 9:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' ప్రచారానికి ఒక ప్రత్యేకత ఉందనని ప్రధాని మోదీ అన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సంద ర్భంగా ఈ ఏడాది వేడుకలను అంక తం చేస్తు న్నట్లు తెలిపారు.మన మువ్వన్నెల జెండా మన గర్వకా రణం.. వికసిత భారత్ నిర్మాణానికి మనమంతా కలిసికట్టుగా పునరంకితం కావడానికి ఈ ఉద్యమంలో పాల్గొందామని ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జిల్లాలు, బ్లాకులు, పంచాయతీ స్థాయిల్లో తిరంగా ర్యాలీలు, బైక్/సైకిల్ ర్యాలీలు, మువ్వన్నెల వెలుగులతో ప్రముఖ భవనాల అలంకరణలు, కాన్సర్ట్‌లు, రంగోలీ పోటీలు నిర్వహించనున్నారు. సూర్యపథ్ తిరంగా: ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా విశ్వవ్యాప్తంగా ఉన్న భారతీయులను ఏకం చేస్తూ తొలిసారిగా 'సూర్యపథ్ తిరంగా' వేడుకలను నిర్వహించను న్నారు.కలిసి పాడుదాం 'వందే మాతరం': చేపట్టనున్నారు.

## నాగార్జునసాగర్‌లో వరుణ యాగం..
### హాజరుకానున్న సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 9 :** నాగార్జునసాగర్‌లో నిర్వహించే వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఈ యాగం నిర్వహించనున్నారు. రేపు (సోమవారం) మధ్యాహ్నం 3 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో సీఎం బయలుదేరనున్నారు.రేపు 2.45 గంటలకు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం చేరుకోనున్నారు. అక్కడి నుంచి విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో జరిగే యాగం వద్దకు రేవంత్‌రెడ్డి చేరుకోనున్నారు. యాగం ముగిసిన అనంతరం 4 గంటలకు హైదరాబాద్‌కు ముఖ్యమంత్రి బయలుదేరనున్నారు. 108 మంది రుత్వికులతో, 11 హోమగుండాలతో విజయ్ విహార్‌లో వరుణ యాగం నిర్వహించనున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో వరుణయాగం జరిపిస్తారు. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పించనున్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని
# గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం

### : బండి సంజయ్..



**హైదరాబాద్:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రతి ఏటా బోనాల ఉత్సవాలకు ఎవరూ ఊహిం చలేనంత నిధులను ఖర్చు చేసి అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. లాల్ దర్వాజ సింహవాహిని బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. 'జీహెచ్ఎంసీ ఎన్నికల వేళ చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని నేను దర్శించుకుంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హేళన చేశారు. నేడు కేటీఆర్‌కు జ్ఞానోదయమైంది. అందుకే భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించు కునేందుకు వచ్చారు. బీఆర్ఎస్ పాలనలో లాల్ దర్వాజ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.20 కోట్లు ఇస్తానని కేసీఆర్ మోసం చేశారు.

## కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ
# ఐక్యంగా కృషి చేయాలి

### : మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 9:** కుమురం భీమ్ ఆశయాల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఈరోజు(ఆదివారం) అశ్వారావుపేటలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, పాల్గొన్నారు. స్థానిక కూడలిలో కుమురం భీమ్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మన జాతి ఔన్నత్యాన్ని, జాతి కీర్తిని మన హక్కులను కాపాడినటువంటి మహనీయుడి విగ్రహావిష్కరణ చేయడం సంతోషకరమని తెలిపారు.మన చరిత్ర పోరాటాల చరిత్ర అని మంత్రి సీతక్క అభివర్ణించారు. అడవిలో మన పూర్వీకులు జీవనం మొద లుపెట్టిన నాటినుంచి చెట్టుతో, పుట్టతో, వానలతో, వరదలతో, జంతువులతో పోరాడుతూ ఇక్కడి దాకా వచ్చామని వివరించారు. మరి పోరాటాల చరిత్రలో కాకతీయులకు వ్యతిరేకంగా పోరాడిన సమ్మక్క- సారలమ్మ నుంచి బ్రిటిష్ కాలంలో పోరాడినటు వంటి కుమురం భీమ్ వరకు ఎంతో స్ఫూర్తి పొందామని చెప్పుకొచ్చారు. రాజ్యాంగంలో చూస్తే మనకు ప్రత్యేక స్వయం ప్రతిపత్తి, ప్రత్యేక భూ హక్కులు, ప్రత్యేక ఉద్యోగ, ఉపాధి హక్కులు ఉన్నాయని ప్రస్తావించారు. ఆనాడు అంబేద్కర్, నెహ్రూ ఇద్దరు కలిసి మన జాతికి స్వయం ప్రతిపత్తి ఉండాలని 5వ షెడ్యూల్ ఏరియా ఏర్పాటు చేశారని వివరించారు.మన ప్రాంతాలకు 6వ షెడ్యూల్ ప్రకారం.. ఈశాన్య రాష్ట్రాలకు మణిపూర్, అస్సాం, సిక్కిం అలాంటి రాష్ట్రంలో ప్రత్యేక ప్రతిపత్తిని సీతక్క తెలిపారు.

# మమతా బెనర్జీ కాన్వాయ్‌పై దాడి..
## బురద, చెప్పులు, రాళ్లతో నిరసన..



**బెంగాల్:** తన కాన్వాయ్‌పై నిరసనకారులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ చేసిన ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పోలీస్ కస్టడీలో మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిరసనకారులు దీదీ వాహనాన్ని అడ్డుకుని నినాదాలు చేయడంతో పాటు బురద, రాళ్లు, చెప్పులు, ఇతర వస్తువులు విసిరినట్లు ఆమె ఆరోపించారు. తనపై జరిగిన దాడి వెనుక కుట్ర ఉందని దీదీ ఆరోపించగా.. టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ హత్యాయత్నంగా అభివర్ణించారు.పశ్చిమ బెంగాల్‌లో మరోసారి తీవ్ర రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి, తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ కాన్వాయ్‌ను ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హలిశహర్‌లో నిరసనకారులు అడ్డుకున్నారు. పోలీసు కస్టడీలో మృతి చెందిన టీఎంసీ కార్యకర్త బిర్జు కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆమె అక్కడికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. నిరసనకారులు మమతా బెనర్జీ వాహనాన్ని చుట్టుముట్టి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ తర్వాత వాహనంపై బురద, రాళ్లు, చెప్పులు వంటి వస్తువులు విసిరినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు.పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగారు. మమతా బెనర్జీ కాన్వాయ్‌ను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. ఈ ఘటనతో హలిశహర్‌లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తన వాహనంపై పెద్ద రాళ్లు విసిరారని మమతా బెనర్జీ ఆరోపించారు. కారు అద్దాలు తెరిచి ఉంటే తీవ్రంగా గాయపడే అవకాశం ఉండేదని ఆమె వ్యాఖ్యానించారు. తన పర్యటన గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ తగిన భద్రత కల్పించలేదని ఆరోపించారు.మీరు మెచ్చే కథనాలుప్రాక్టీస్ మ్యాచ్‌లో.. హ్యాట్రిక్ సిక్సర్లతో భారత్‌ను గెలిపించిన సిరాజ్.. నాటి 'లార్డ్స్' గాయంతో పెరిగిన కసి..!ఈ ఘటన వెనుక కుట్ర ఉందని దీదీ అనుమానం వ్యక్తం చేశారు.


## భాగ్యనగర మహిళలకు
# బోనాల పండుగ శుభాకాంక్షలు

### : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 09:** అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సింహ వాహిని అమ్మవారిని కోరుకున్నానని బీఆ ర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేట ీఆర్ తెలిపారు. దేశం కూడా బాగుండాలని అమ్మవారిని కోరుకున్నానని చెప్పారు. ఆదివారం బోనాలు సందర్భంగా లాల్ దర్వాజాలోని అమ్మవారిని మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌తో కలిసి కేటీఆర్ దర్శించు కున్నారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సింహ వాహిని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భాగ్యనగర మహిళలకు ఈ సందర్భంగా ఆయన బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మీరాలం మండిలోని శ్రీ మహంకాళి అమ్మవారిని కూడా కేటీఆర్ దర్శించుకున్నారు.కేసీఆర్‌కే ఆ గౌరవం దక్కింది: తలసానిప్రపంచవ్యాప్తంగా బోనాల పండుగ ప్రసిద్ధి చెందిందని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 50 ఏళ్ల నుంచి బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని డిమాండ్ ఉన్నా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే కేసీఆర్, బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తు చేశారు.


## ట్రంప్ కు నెతన్యాహు మరో షాక్..!
# కథ మళ్లీ మొదటికి..!



**అమెరికా :** ఇరాన్ వార్ లో అమెరికా తమకు ఎంతగా సహకరిస్తున్నా.. తమ ప్రయోజనాల విషయ ంలో మాత్రం రాజీ పడేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. ముఖ్యంగా గాజాలో ఘర్షణల నివారణకు ట్రంప్ ప్రతిపాది ంచిన 15 పాయింట్ల ఫార్ములాను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇవాళ తోసిపుచ్చారు. ఈ ఫార్ములా ప్రకారం హమాస్ పూర్తిగా ఆయుధాలు విడిచే వరకూ, గాజా నుంచి తమ దళాలను ఉపసంహరించుకునే ప్రశ్నే లేదని ట్రంప్ కు తేల్చి చెప్పేశారు. ఇజ్రాయెల్ కేబినెట్ భేటీ సందర్భంగా నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు.హమాస్ నిజంగా నిరాయుధులయ్యే వరకు ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ చేపట్టదని, తమ బలగాలకు, తమ పౌరులకు ఎదురయ్యే ముప్పులను అడ్డుకుంటూనే ఉంటుందని నెతన్యాహు క్యాబినెట్ సమావేశంలో తేల్చిచెప్పారు. గాజా యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాల్లోని ఒక కీలక అంశాన్ని నెతన్యాహు తన వ్యాఖ్యలతో తిరస్కరించినట్లయింది. ఇజ్రాయెల్ బలగాలు వెనక్కి తగ్గే ముందు హమాస్ తన ఆయుధాలను వదులుకోవాలని ఆయన పట్టుబడుతున్నారు.

# ఆదివాసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### : సీఎం చంద్రబాబు




**విజయవాడ, ఆగస్టు 9:** ఆదివాసీల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని, దేశం మనకు ఏమిచ్చిందనే దానికంటే.. మనం దేశానికి ఏమిస్తున్నామనే ఆలోచన ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. నేను నా దేశం, జెండా, అజెండా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థి బాగా చదివి స్టార్టప్ కంపెనీ స్థాపించినా దేశ సేవ చేసినట్లేనన్నారు. రాష్ట్రానికి, దేశానికి విజన్ ఉన్నట్లే ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, కుటుంబానికి, గ్రామానికి ఒక విజన్ ఉండాలని సూచించారు. ఆదివాసీలకు చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, ధింసా నృత్యం గిన్నిస్ రికార్డులోకి ఎక్కడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో 29 లక్షల మంది గిరిజనులు ఉన్నారని, వారి అభ్యున్నతికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని సీఎం తెలిపారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, నైపుణ్యా భివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తొమ్మిది ఐటీడీఏ కేంద్రాల అభివృద్ధితో మంచి ఫలితాలు వస్తాయని, గిరిజన ప్రాం తాల్లో రోడ్లు, కనెక్టివిటీ సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని చెప్పారు. 2027 డిసెంబరు నాటికి గిరిజనులందరికీ ఇళ్లు, సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని, టెలీకమ్యూనికేషన్స్ సంస్థలతో ఒప్పందం చేసుకుని గిరిజన గ్రామాలకు వేగంగా కనెక్టివిటీ కల్పిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

# ఎస్ఎల్ఎన్ హోమ్స్‌లో వైభవంగా బోనాల వేడుకలు

**- అమ్మవారికి బోనం సమర్పించిన లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు**





**అమీన్‌పూర్, ఆగస్టు 09(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో బోనాల వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఎస్ఎల్ఎన్ హోమ్స్ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ఆయన సతీమణి, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీవాసులతో కలిసి వారు అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకుంటూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .అందరూ సుఖశాంతులతో ఉండాలి: లావణ్య శశిధర్ రెడ్డిఈ సందర్భంగా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. .ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో బీరంగూడ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల వాసులు బోనాల కార్యక్రమాన్ని ఎంతో అందంగా, వైభవంగా జరుపుకుంటున్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ హోమ్స్ ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, స్థానిక కాలనీవాసులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ వేడుకలతో కాలనీ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరిం చుకుంది.

# మాదవపూరి హిల్స్ లో ఘనంగా బోనాల వేడుకలు..

**- పి.జి.ఆర్. ఎన్క్లేవ్‌లో భక్తిశ్రద్ధలతో శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పణ**
**- మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్నంటిన వేడుకలు**
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతోనే ఆలయ నిర్మాణం: మహాదేవ్ రెడ్డి**





**అమీన్ పూర్, ఆగస్టు 09;(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని పి.జి.ఆర్. ఎన్క్లేవ్ మరియు మాదాపూర్ హిల్స్ కాలనీలలో మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాలనీ మహిళలు భారీ సంఖ్యలో కదలివచ్చి బోనాలతో సందడి చేశారు. కాలనీ నుంచి శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వరకు సాగిన ఈ ఊరేగింపులో మహిళలు బోనం ఎత్తుకుని, మారుమోగుతున్న డప్పు చప్పుళ్లకు తగినట్లుగా ఆటపాటలతో కోలాహలంగా సాగారు. ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఘనంగా ఆలయ ప్రస్థానాన్ని గుర్తుచేసిన మహాదేవ్ రెడ్డి..**
ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహాదేవ్ రెడ్డి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు మూడేళ్ల క్రితం తాము సంకల్పించి ఈ అమ్మవారి ఆలయాన్ని నిర్మించుకున్నామని గుర్తుచేశారు. దాదాపు రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పవిత్ర ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అందించిన సహకారాన్ని కొనియాడారు. తోటి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మరియు కాలనీవాసులు అందరూ ఒక కుటుంబంలా ఐకమత్యంగా కష్టపడటం వల్లే ఈ అద్భుతమైన ఆలయ నిర్మాణం సాధ్యమైందని మహాదేవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దలు, కాలనీ వాసులు, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయాన్ని కూల్చారు.. భక్తుల విశ్వాసాన్ని కూల్చగలరా.?

**- 120 ఏళ్ల ఆలయ చరిత్రకు సమాధి ఎందుకు.?**
**- కూల్చిన స్థలంలోనే ఆలయం పునర్నిర్మించాలి. 500 గజాల స్థలం కేటాయించాలి**
**- ప్రభుత్వం హిందూ దేవాలయాల పట్ల వివక్ష చూపొద్దు: పల్లె వినోద్ కుమార్ చిన్నబోయిన నవీన్ యాదవ్**




**హైదరాబాద్,ఆగస్టు,9, మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**
హిందూ దేవాలయాల పరిరక్షణపై ప్రభుత్వం స్పష్టమైన విధానం అవలంబించాల్సిన సమయం ఆసన్నమైంది. శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఆలయాన్ని తొలగించి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అంటూ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ పరిసరాల్లోని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కూల్చివేసిన ఆలయ స్థలంలోనే వెంటనే ఆలయ నిర్మాణం చేపట్టాలని, కనీసం 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పల్లె వినోద్ కుమార్ చిన్నబోయిన నవీన్ యాదవ్ కోరుతున్నారు.

120 ఏళ్ల ఆలయ చరిత్రకు ముగింపు పలికారా.

బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూమి పరిధిలోని సర్వే నంబర్ 102/1 వద్ద పాత పెద్దమ్మ దేవాలయం సుమారు 120 సంవత్సరాలుగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు చెబుతున్నారు. ఏటా బోనాలు, దసరా, వినాయక చవితి వంటి పండుగలను ఘనంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.

అయితే జూలై 23, 2025న అధికారులు ఆలయాన్ని పూర్తిగా కూల్చివేశారని, అమ్మవారి విగ్రహంను తొలగించి తరలించారని కమిటీ సభ్యులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆలయాన్ని తొలగించే ముందు భక్తుల మనోభావాలను, ఆలయ చారిత్రక ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకున్నారా.? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి.

బోనాలు చేసుకునేందుకు కూడా అనుమతి లేదా?

ఈ ఏడాది పూజలు, బోనాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాదులు బ్రహ్మదండి రమేష్, శివప్రసాద్, పల్ల రాధికా శర్మ ద్వారా హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. గతంలోనూ ఈ అంశంపై రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

హైకోర్టులో సీనియర్ న్యాయవాది బ్రహ్మదండి రమేష్ వాదనలు వినిపిస్తూ కనీసం ఈ ఏడాది ఆగస్టులో బోనాలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏఏజీ కూడా వాదనలు వినిపించినప్పటికీ, పూజలు నిర్వహించేందుకు అనుమతి లభించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 200 గజాల నుంచి 500 గజాల వరకు స్థలం కేటాయించండిఆలయ పునర్నిర్మాణం కోసం తొలుత సుమారు 200 గజాల స్థలం కేటాయించాలని కోరామని, ప్రస్తుతం ఆలయ నిర్మాణం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం 500 గజాల స్థలం కేటాయించాలని పల్లె వినోద్ కుమార్, చిన్నబోయిన నవీన్ యాదవ్ కోరారు.




గతంలో ఎండోమెంట్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ సైతం ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అన్యమత ప్రార్థనా స్థలాల విషయంలోనూ ఇదే వైఖరేనా.?

తమ ఆలయాన్ని తొలగించినట్లే ఇతర మతాలకు చెందిన ప్రార్థనా స్థలాలను కూడా తొలగించేవారా.? అని ఆలయ కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. హిందూ దేవాలయాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే భావన కలగకుండా తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

120 ఏళ్ల చరిత్ర కలిగిన పాత పెద్దమ్మ తల్లి ఆలయాన్ని తిరిగి అదే ప్రాంతంలో పునరుద్ధరించి, ప్రభుత్వ స్థలంలో 500 గజాలు కేటాయించడంతో పాటు ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టు పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తెచ్చి హిందూ ఆలయాలకు ప్రాధాన్యత కల్పించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# లింగమయ్య కాలనీలో మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాలు





**అమీన్‌పూర్ ఆగస్టు 09:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని సమీపంలోని లింగమయ్య కాలనీలో పోచమ్మ తల్లి ఆలయంలో మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.
ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మరియు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులను మాజీ కౌన్సిలర్ మల్లేష్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి:ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సదువు మల్లేష్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కాలనీ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పూర్వం తన తాతల కాలం నుంచే ఈ పోచమ్మ తల్లి ఆలయం ఇక్కడ వెలసిందని, వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని గుర్తుచేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలనీవాసులందరం కలిసి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, కొల్లూరు యాదగిరి, దాసు యాదవ్, సత్యనారాయణ, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, ఇంజక్షన్ జ్ఞానేశ్వర్,స్థానిక భక్తులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 280 వారాలుగా నిరంతర అన్నదానం

**- సంగెం చారిటబుల్ ట్రస్ట్ సేవలకు నిదర్శనం**



**ఆదిలాబాద్, ఆగస్టు 9 మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)**పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తూ సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరంతర అన్నదానం కార్యక్రమం ఆదివారంతో 280 వారాలకు చేరుకుంది. ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తూ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఈ వారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ అంబయ్య పాల్గొన్నారు. పేదలకు స్వయంగా అన్నదానం చేసి, సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 280 వారాలుగా నిరాటంకంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈసందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ సుధీర్ కుమార్ సంగెం మాట్లాడుతూ పేదలకు ఆహారం అందించడాన్ని సామాజిక బాధ్యతగా భావించి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు.. పోటెత్తిన భక్తసందోహం

**అమీన్ పూర్ ఆగస్టు 09:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్ పూర్ గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవతల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. గ్రామ సరిహద్దులోని కొలువైన శక్తి స్వరూపిణులు నాగులమ్మ, పోచమ్మ, నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ తల్లుల ఆలయాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాతల కాలం నుంచి ఆచారంగా వస్తున్న ఈ పండుగను గ్రామస్తులందరూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపై నిలిచి అట్టహాసంగా జరుపుకోవడం విశేషం. ఉదయం నుంచే ఆలయాల వద్దకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చుట్టుపక్కల వివిధ కాలనీల నుంచి సుమారు 4 నుంచి 5 వేల మంది భక్తులు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ యువకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో తొట్టెలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు, అలాగే సాయంత్రం గ్రామం నుండి భారీ ఎత్తున పోటెత్తిన బోనాల ఊరేగింపునకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ.. “మా గ్రామంలో వెలసిన ఈ నలుగురు అమ్మవార్లను కొలిస్తే గ్రామం సుభిక్షంగా ఉంటుందనేది మా ప్రగాఢ నమ్మకం. తాతల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని అందరం కలిసికట్టుగా కొనసాగిస్తున్నాం. అమ్మవార్ల దయతో గ్రామం సుఖశాంతులతో, సిరులతో వర్ధిల్లుతుంది” అని మనస్ఫూర్తిగా తెలిపారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అమీన్పూర్‌లో వైభవంగా తొట్టెల ఊరేగింపు... భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు



**అమీన్పూర్, ఆగస్టు 09:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సందడి వాతావరణం, డప్పు చప్పుళ్లు, డీజే హోరు మరియు కోలాహలం మధ్య అమీన్పూర్ గ్రామంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. గ్రామస్తులు, గ్రామ పెద్దలు మరియు యువకులు అత్యుత్సాహంతో ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొట్టెల ఊరేగింపు ప్రారంభం నుండి అమ్మవారి ఆలయం (టెంపుల్) వరకు సాగిన యాత్ర ఊరూవాడ కనువిందు చేసింది. యువకుల కేరింతలు, సంప్రదాయ ఆటపాటలు, డప్పు చప్పుళ్లతో పాటు సరికొత్త డీజే సౌండ్ల హోరుకు గ్రామ వీధులు మార్మోగాయి. యువత తమదైన శైలిలో నృత్యాలు చేస్తూ, భక్తిభావంతో ఉత్సాహంగా ఊరేగింపులో కదిలారు. మహిళలు మరియు గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో తొట్టెలను మోసుకుంటూ ముందుకు సాగారు. చివరకు భక్తుల జయధ్వానాల మధ్య అమ్మవారి ఆలయానికి తొట్టెలను చేర్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, ఊరేగింపు విజయవంతం కావడంలో యువకుల కృషి మరియు గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో విశేషంగా నిలిచింది.

## భక్తి శోభతో వెలిగిన వడియారం: ఘనంగా మహంకాళి బోనాలు

**- జై మహంకాళినినాదాలతో మార్మోగిన గ్రామం**



**చేగుంట, ఆగస్టు 9 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామంలో ఆషాడ మాసం సందడి వడియారం గ్రామాన్ని భక్తి మయం చేసింది. ఆదివారం గ్రామంలోని మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం అమ్మవారి కళ్యాణం జరిగింది

తెల్లవారుజాము నుంచే ఇంటింటి మహిళలు కొత్త కుండల్లో బోనాలను అలంకరించి, పసుపు కుంకుమలతో, పూలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. "బోలో మహంకాళి మాత కీ జై" అంటూ భక్తుల జయజయధ్వానాలతో వీధులన్నీ ప్రతిధ్వనించాయి.

ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

బోనాల ఊరేగింపు, భజనలతో గ్రామమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.

## కన్నులపండువగా చేగుంట ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర

**- భక్తిశ్రద్ధలతో బోనాలు, ఒడి బియ్యం సమర్పించిన భక్తులు... కిక్కిరిసిన ప్రాంగణం**

**?చేగుంట, ఆగస్టు 9 మెదక్ టుడే న్యూస్**





చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆది వారం కన్నులపండువగా సాగిం ది. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు సంప్రదాయబ ద్ధంగా శోభాయమానంగా అలంక రించిన బోనాలను శిరస్సున ధరించి, ఊరేగింపుగా ఆలయాని కి చేరుకుని అమ్మవారికి సమర్పిం చి తమ మొక్కులు చెల్లించుక ున్నారు. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం పోసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.?బోనాల శోభాయాత్రతో చేగుంట పట్టణంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ బోనాల జాతర మహోత్సవాన్ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కుటుంబం తమ సొంత నిధులతో ఎంతో ఘనంగా జరిపిస్తున్నారు. అమ్మవారి ఉత్సవాన్ని చూడటానికి, దర్శించుకోవడానికి చేగుంట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల నామస్మరణలు, బోనాల కోలాహలంతో భక్తిపారవశ్యంలో మునిగితేలింది.?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, క్యాషియర్ గడ్డమీద బాలేష్, సంద్రుగు రవి, మాసుల శ్రీనివాస్, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డ్ నెంబర్లు తలారి నాగరాణి లింగం, ఆకుల సుఖేందర్, మురాడి ఉదయ్, సంద్రుగు శ్రీకాంత్, సతీష్, సంపత్, సాదుల్ల, పరంజ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, అయిత వెంకటలక్ష్మి రఘురాములు, సంద్రుగు స్వామి, వడ్ల యాదగిరి, చింతల సిద్ధిరాములు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా



**అమీన్ పూర్, ఆగస్టు 09:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని షిరిడి సాయి కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, తదితర మాజీ కౌన్సిలర్లు విచ్చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు మీడియాతో మాట్లాడుతూ.. "మా కాలనీలో అందరం కలిసికట్టుగా పోచమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటాం. స్థానిక మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఎంతో ఆనందంగా జరుగుతుంటాయి. అయితే, నేడు వారి ఇంట్లో సంతానం (పాప) కలగడంతో వారు వ్యక్తిగత కారణాల వల్ల ఈ వేడుకకు రాలేకపోయారు. అయినప్పటికీ, వారి అడుగుజాడల్లోనే మా కాలనీవాసులు, కమిటీ సభ్యులమంతా కలిసి బోనాలే కాకుండా ప్రతి పండుగను భవిష్యత్తులోనూ ఇలాగే ఘనంగా నిర్వహిస్తాము" అని తెలిపారు. "షిరిడి సాయి కాలనీ అంటేనే ఐక్యతకు ప్రతీక. అందరం కలిసే ఉంటామనే నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయము" అని కాలనీవాసులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# కన్నులపండువగా చేగుంట ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర

**- భక్తిశ్రద్ధలతో బోనాలు, ఒడి బియ్యం సమర్పించిన భక్తులు... కిక్కిరిసిన ప్రాంగణం**



**చేగుంట, ఆగస్టు 9 మెదక్ టుడే న్యూస్**

చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం కన్నులపండువగా సాగింది. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు సంప్రదాయబద్ధంగా శోభాయమానంగా అలంకరించిన బోనాలను శిరస్సున ధరించి, ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం పోసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.?బోనాల శోభాయాత్రతో చేగుంట పట్టణంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ బోనాల జాతర మహోత్సవాన్ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కుటుంబం తమ సొంత నిధులతో ఎంతో ఘనంగా జరిపిస్తున్నారు. అమ్మవారి ఉత్సవాన్ని చూడటానికి, దర్శించుకోవడానికి చేగుంట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల నామస్మరణలు, బోనాల కోలాహలంతో భక్తిపారవశ్యంలో మునిగితేలింది.?ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసికే శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ, క్యాషియర్ గడ్డమీద బాలేష్, సంద్రుగు రవి, మాసుల శ్రీనివాస్, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డ్ నెంబర్లు తలారి నాగరాణి లింగం, ఆకుల సుఖేందర్, మురాడి ఉదయ్, సంద్రుగు శ్రీకాంత్, సతీష్, సంపత్, సాదుల్ల, పరంజ్యోతి, మంచి కట్ల శ్రీనివాస్, అయిత వెంకటలక్ష్మి రఘురాములు, సంద్రుగు స్వామి, వడ్ల యాదగిరి, చింతల సిద్ధిరాములు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# బంధంకొమ్ము గ్రామంలో అంగరంగ వైభవంగా తొట్టెల ఊరేగింపు మరియు బోనాల ఉత్సవాలు.. పార్టీలకు అతీతంగా తరలివచ్చిన గ్రామస్తులు!




**అమీన్ పూర్, ఆగస్టు 09:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బంధంకొమ్ము గ్రామంలో గ్రామస్తులు మరియు యువకుల ఆధ్వర్యంలో అమ్మవారి బోనాలు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. స్థానిక శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ తొట్టెల ఊరేగింపు మరియు బోనాల వేడుక గ్రామ వీధుల గుండా కోలాహలంగా సాగింది. అమ్మవారికి సమర్పించే బోనాలతో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు, ఆటపాటల మధ్య సాగిన ఈ వేడుకల్లో చిన్నవారూ, పెద్దవారూ తేడా లేకుండా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగను ఆస్వాదించారు. దీంతో గ్రామం మొత్తం శివనామస్మరణతో మరియు భక్తి పారవశ్యంతో మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు యువకులు మీడియాతో మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. "మా తాతల కాలం నుండి వస్తున్న ఈ సాంప్రదాయాన్ని మేమందరం కలికట్టుగా కొనసాగిస్తున్నాము. మా గ్రామంలో వినాయక చవితి, బతుకమ్మ, దసరా వంటి ప్రతి పండుగను ఏ విధంగానైతే జరుపుకుంటామో, అలాగే ఈ బోనాల ఉత్సవాలను కూడా



పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాము. గ్రామ ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ప్రతినిధులు ,మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము"అని తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో అందరిలోనూ ఆనందాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, ప్రజా ప్రతినిధులు , మహిళలు పెద్ద ఎత్తున కలిసికట్టుగా జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాము. గ్రామ ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము"అని తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో అందరిలోనూ ఆనందాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, ప్రజా ప్రతినిధులు , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రతినిధులు ,ప్రతినిధులు ,ప్రతినిధులు ,ప్రతినిధులు

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

# ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన గోమారం గ్రామంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని గ్రామదేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అమ్మవారికి బోనాలు సమర్పించిన అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారుపాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, వాకిటి హనుమంతు రెడ్డి, కుంట లక్ష్మణ్, బిక్షపతి రెడ్డి, నవీన్, దేవేందర్, నగేష్, విజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిజం లేదు డ్రగ్స్ సమస్యే

# నేడు ప్రధానం డీజీపీ సీవీ ఆనంద్



**వరంగల్ :** రాష్ట్రంలో మావోయిస్టుల ప్రముఖులతో పాటు క్యాడర్ లొంగిపోవడంతో మావోయిజం ప్రభావం ఇక లేదని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. నేడు డ్రగ్స్ సమస్య ప్రధానంగా ఉందని వెల్లడించారు. ఆదివారం వరంగల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.తన ట్రైనీ ఐపీఎస్ వరంగల్ నుంచే ప్రారంభమయ్యిందని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఇంటి నుంచి బయటకు వెళ్తే, తిరిగి వస్తామా అన్నంతగా నక్సల్స్ ప్రభావం ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2010 నుంచి మావోయిజం తగ్గిందని అన్నారు. లొంగిపోయిన మావోలతో ములుగులో సోమవారం ఒక కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. లొంగిపోయిన, మావో బాధితుల కోసం ఒక ఆప్ తయారు చేశామని వెల్లడించారు. 1992-96 మధ్య చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా కొంత తక్కువ వచ్చిందని తమ దృష్టికి వచ్చిందని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

నార్కొటిక్ బ్యూరో, ట్రాఫిక్, సీఐడీకి చెందిన వారితో కలిసి ఒక బృందంగా ఏర్పడి జిల్లాల పర్యటనలు చేస్తు న్నామని డీజీపీ ఆనంద్ తెలిపారు.

## ఆదివాసీలు జల్ జంగల్ జమీన్ అని నినదించిన పోరాట యోధుడు కుమ్రం భీం తెగువకు ప్రతిరూపాలు కేటీఆర్



ప్రకృతి పరిరక్షకులు, విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు ఆదివాసీలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అడవులను, చెట్లను, పుట్టలను, జంతువులను ప్రేమించే, పూజించే ఆదివాసీలు... 'జల్, జంగల్, జమీన్' అని నినదించిన పోరాట యోధుడు కుమ్రం భీం తెగువకు ప్రతిరూపాలు అని తెలిపారు.ఎస్టీల అభ్యున్నతి కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని, ఆ తర్వాత ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.. తండాలను, గిరిజన గూడేలను గ్రామ పంచాయితీలు చేసిందని అన్నారు..హైదరాబాద్ నడిబొడ్డున బంజారాహిల్స్‌లో ఆదివాసీ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే విధంగా.. కుమ్రం భీం ఆదివాసీ భవనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు.

ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం పేరు పెట్టడమే కాకుండా, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.తండాలకు, గూడేలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేయడం, ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం వంటి ఎన్నో కార్యక్రమాలు కూడా కేసీఆర్ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా..

ఆదివాసీ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మీకోసం అసెంబ్లీలో కొట్లాడతాం మీరు ఈ ప్రభుత్వ ద్రోహాన్ని గమనించండి విద్యార్థులతో హరీశ్‌రావు



**సిద్దిపేట:** నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి, వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడు తూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు కల్పించిన రిజర్వేషన్ల వల్లే మనమంతా చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉన్నామని తెలిపారు. ఆ రిజర్వేషన్ల ఫలాలతో గౌరవంగా బతుకుతున్న మనం తిరిగి సమాజానికి ఏదో ఒకటి చేయాలనే బాధ్యతను పదేళ్ల క్రితమే గుర్తించి సిద్దిపేటలో మాదిగ సామాజిక వర్గం ఉద్యోగులంతా కలిసి 'న్యూస్' సొసైటీని స్థాపించడం అభినందనీయమని కొనియాడారు.నాకు సమాజం ఏం చేసింది అని అడిగేవాళ్లే ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో, మేము సమాజానికి ఏం చేయగలం అని ఆలోచించి, ఉద్యోగులు తమ వేతనం నుంచి ప్రతినెలా వెయ్యి రూపాయలు పక్కనపెట్టి 10 లక్షల రూపాయల నిధిని ఏర్పాటు చేయడం గర్వ కారణమని హరీశ్‌రావు అన్నారు. ఫీజులు కట్టలేని పేద విద్యార్థులకు అండగా నిలబడుతూ, ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్స్ ఇవ్వడం రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. ఐదేళ్ల క్రితం ఫీజు కట్టలేక నా దగ్గరకు వచ్చిన హౌసింగ్ బోర్డుకు చెందిన రోహిత్ అనే అబ్బాయికి నేను సహాయం చేశానని తెలి పారు. ఇప్పుడు ఆ అబ్బాయికి ఏడాదికి 6 లక్ష ల జీతం వస్తోందని పేర్కొన్నారు. ఇచ్చాడని అన్నారు. కష్టపడి పైకొచ్చిన ఆ అబ్బాయి ఆలోచనా విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.

## సీనియర్ సిటిజన్లే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్ల

### కొత్త మోసాలకు పాల్పడుతున్నారు సీపీ సజ్జనార్



**గద్వాల:** మహారాష్ట్ర, కర్ణాటకలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఆల్మట్టి, నారాయణ పూర్ డ్యాంలో నుంచి జూరాల డ్యాంకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో జూరాల గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. అయితే జూరాల ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 80000 క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 39 608 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఆరు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318. 516 మీటర్లు కాగా ప్రస్తుతం 317. 51 మీటర్లుగా నమోదయింది. టీఎంసీలలో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 7. 663 టీఎంసీలు ఉంది. వరదలు తగ్గుముఖం పట్టడంతో జూరాల గేట్లు మూసివేశారు విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద



**శ్రీశైలం:** శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద తగ్గుముఖం పట్టింది. జూరాల నుంచి శ్రీశైలానికి 36,233 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయం ప్రస్తుత నీటిమట్టం 878.20 అడుగులు. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం రిజర్వాయర్ నీటి నిల్వ 178 టీఎంసీలు కాగా, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు. అధికారులు విద్యుత్ ఉత్పత్తి చేసి 38,369 క్యూసెక్కులను విడుదల చేశారు.

## ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తప్పుడు విధానాలకు పాల్పడితే సహించం మాజీ ఎమ్మెల్యే



**సూర్యపేట :** వ్యక్తిగత కక్షలు రాజకీయ కారణాలతో మిగిలిన డబుల్ బెడ్ రూంఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియల్లో తప్పుడు విధానాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వెల్లడించారు. ఆదివారం కోదాడలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడు సంవత్సరాల అనంతరం బాలాజీ నగంలోని 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 548 లబ్ధిదారులకు అధికారులు పట్టాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఇక మిగిలిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షతో తాను శాసనసభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో పారదర్శకంగా కలెక్టర్ పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశానని తెలిపారు.అయితే అధికారుల నిర్లక్ష్యంతో పలు సాంకేతిక కారణాల దృష్ట్యా పట్టాలు పంపిణీ చేయలేకపోయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము తక్షణమే మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని పలుమార్లు ఆందోళన చేశామన్నారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా నడుస్తుందని నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని విమర్శించారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్ కే నయీమ్, కౌన్సిలర్ చీమ నరేష్, ఉపేందర్ గౌడ్, అలవాల వెంకట్, ఉపేందర్, కరీముల్లా పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో 54 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత నలుగురు అరెస్టు



**యాదాద్రి భువనగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీగా మెఫెడ్రోన్ డ్రగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీబీనగర్ పోలీసులు, ఎస్‌వోటీ యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 27 కిలోల మెఫెడ్రోన్‌ను పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.54 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు వెల్లడించారు.

యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందడంతో ఆగస్టు 8న కొండమడుగు గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్-49-జెఔ-1313 నంబరు గల ఫార్చ్యూనర్ కారును ఆపి తనిఖీ చేయగా 27 కిలోల మెఫెడ్రోన్‌తోపాటు సుమారు 40 కిలోల అసిటోన్ లభించింది.పోలీసుల విచారణలో కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడైంది. అనంతరం దాన్ని కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల సమాచారంతో పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత ల్యాబ్‌ను సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

**నలుగురి అరెస్టు**

అరెస్టయిన వారిలో మహారాష్ట్ర నాగ్‌పూర్‌కు చెందిన చేతన్ మధుకర్ మెష్రామ్ (49), అసోంలోని మారిగావ్‌కు చెందిన ముజామల్ హక్ (25), నాగ్‌పూర్‌కు చెందిన ఆకాశ్ అశో క్ గవాండే (31), హైదరాబాద్ చందా నగర్‌కు చెందిన ఉపద్రష్ట రమణమూర్తి (65) ఉన్నారు.చేతన్ డ్రగ్ తయారీకి ఆర్గనైజర్‌గా, ఆర్థిక సహకారం అందించిన వ్యక్తిగా.. ముజామల్ హక్ తయారీ ప్రక్రియలో సహ కరించిన వ్యక్తిగా.. ఆకాశ్ గవాండే అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తిగా.. రమణ మూర్తి వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.

**మరో నలుగురి కోసం గాలింపు**

ఈ కేసులో ఎం.డి. అయూబ్ అలీ (అసోం), చందా ప్రదీప్ ఠాకూర్ (నాగ్‌పూర్), గోపాల్ సిర్పట్ పటేలియా (నాగ్‌పూర్), యేటుకూరి రామరాజు (పీర్జాదిగూడ, మేడిపల్లి) పరారీలో ఉన్నారు. వీరిలో అయూబ్ అలీ ల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ, కెమిస్ట్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించినట్లు.. ప్రదీప్ ఠాకూర్, గోపాల్ పటేలియా డ్రగ్ పెడ్లర్లుగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. యేటుకూరి రామరాజు ల్యాబ్ యజమానిగా ఉన్నట్లు తెలిపారు.

**భారీగా స్వాధీనం**

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 27 కిలోల మెఫెడ్రోన్, 40 కిలోల అసిటోన్ లిక్విడ్, ఆరు సెల్‌ఫోన్లు, ఫార్చ్యూనర్ కారు, డ్రగ్ తయారీకి ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్, ఇతర పరికరాలు ఉన్నాయి. ఎన్‌డీపీఎస్ చట్ట నిబంధనలకు అనుగుణంగా, పంచుల సమక్షంలో చట్టపరమైన ప్రక్రియను పాటిస్తూ ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన నిందితులను కోర్టులో హాజరుపరిచారు. కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

**డ్రగ్స్‌పై కఠిన చర్యలు: ఎస్పీ**

జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తెలిపారు. కాపాడటం అందరి బాధ్యతన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..